చిన్నకథ

కనువిప్పు ★

శ్రీ

ఆర్. యం. చిదంబరం

ఉదయ పత్రిక చదువుతున్న నారాయణసుందరి కేసి తలెత్తి చూశాడు ఈరికే రేడియో తిప్పేస్తోంది. ముహంలో విసుగుదల వ్యక్తమవుతూంది. ఆమెను చూసేసరికి నారాయణకు మనసు చివుక్కుమంది. ఎవరో గుండెను కెలికినట్లయింది. సుందరి ఆణిముత్యంలా అందంగా వుండేది. రాతిని ఢీకొన్న కెరటాలకు మల్లె ఆమె సౌందర్యరాశి చిన్నాభిన్నమైంది. దివరికి కళ్ళల్లో కళ కూడా మిగలలేదు. ఆమె మౌనవ్రతం అర్థంలేని వ్యాధికి గురై విలవిల తన్నుకుంటుంది.

అతని కళ్ళు తడయ్యాయి.

"ఏమిటండి యిదీ? ఎంతకీ సీలన్ రాదేమిటీ?.... దీనికేం రోగం వచ్చిందిరా?" అంది నవ్వుతూ. ఆనవ్వులో నిర్జీవత్వం తప్పించి అతనికి మరేమీ కనిపించలేదు.

'ఇంకా టైంకాలేదు ..కంగారు పడితే మౌలా? ఇంకా నువ్వు పాపుగంది అగాలి' అన్నా తనను. మళ్ళీ పత్రిక చదవటంలో నిమగ్నమయ్యాడు. సుందరి ఏదో వెస్టరన్ మ్యూజిక్ ట్యూన్ చేసి వింటూ కూర్చుంది.

కమల గబగబా ఇంటోకి ఎరుగెత్తుకొచ్చింది. ఆమె కళ్ళు ఎర్రగా వున్నాయి. ముఖం కందిపోయింది. పుస్తకాలసంచీ మూలకు విసిరికొట్టి నారాయణదగ్గర నిలబడింది.

"అదేవిటే కమలా?" అనడిగింది సుందరి.

"మరే-అమ్మా!.... మా టీచరు కొట్టిందే! చూడు" అంది సగం ఏడుపుతో.

"అయ్యో చెంప ఎలా కందిపోయిందో! అబ్బురువేళ్ళు అంటుకుపోయాయి. దీని చేసినవు పడిపోను. చిన్నపిల్లకదా! మనిషా దున్నపోతా అది?" అని దండకం చదవబోయింది. కమల తన సాటిన్ ఎరికిజీతో కళ్ళనీళ్ళు తుడుచుకుంది.

సుందరి మాట్లాడుతున్నంతసేపూ అతనామెకేసి చూస్తూ వుండిపోయాడు. ఈమాటే రెండేళ్ళకితం వున్న సుందరి అంటే ఎంత బాగుండును! నారాయణ కమలను దగ్గరకు తీసికొని చెంప నిమిరాడు. నిజమే-ఆ లేత బుగ్గలు గులాబీ పూలలా కందిపోయాయి.

"ఇదుగో కమలా-ఏడవకుమరీ. ఆ సంగతి నేను కనుక్కుంటా! దొక్కి చేల్చేస్తా. అసలు ఏమన్నందుకు కొట్టింది?"

'వుత్తినే నాన్నా-నా తప్పేవీలేదు. నేనేం చెయ్యలేదు.

'ఉత్తపుణ్యానికే కొట్టిందా?'

'అవు నాన్నా!' కమలింకా ఏడుస్తూనే వుంది.

అదేవిటండి: దాన్ని సి. ఐ. డి. లా ప్రశ్న లడుగుతారు? వెళ్ళి దానికింత బొగరెందుకో కనుక్కోండి. ఎంత పిల్లలైనా వున్నా మనం దాన్ని పట్టిత్తుమాట అన్నామా? దిక్కుమాలిన చదువు పోతేపోయింది. ఇలా బాదుతుంటూరా ఎక్కడైనా?'

అబ్బే!.... కనుక్కోటానికోసంకాదు. అసలే తప్పులేకుండా ఎందుకు కొడతారని—'

'పోనీ-అదే కనుక్కొచ్చి మీరో నాలుగు వేయండి'

ఈ మాటలు విన్న నారాయణ నవ్వుతున్నాడు. సుందరి ఏదో అర్థంలేని ఆలోచనతో బాధపడుతోంది. చొక్కా తొడుక్కున్నాడు. కమలను వెంటబెట్టుకుని స్కూలుకు వెళ్ళాడు.

హెడ్మాష్టరు దగ్గరకెళ్ళి కమలను చూపించి అంతా వివరించాడు. ఆమెకోసం కబురు పంపాడు.

"ఆమె కొత్తగా వచ్చిందండి. అంచేత ఇక్కడి వాతావరణాన్ని పరిస్థితుల్ని అవగాహన చేసుకున్నట్టు కనిపించదు. మీరు మరోలా అనుకోవద్దు. నేను అంతా చూసుకుంటా. ఇకముందు అలాంటి రేమీ జరగకు. ఇంటికి రండి సాయంకాలంగా మాట్లాడుకుందాం. పిల్లల్ని తిట్టికొట్టి వాళ్ళు బోదించటం నాకు అసలు పడిగా ఇష్టంలేదు." అన్నాడు హెడ్మాష్టరు క్షమార్పణ కోరుతున్న కంఠంతో. ఆ టీచరు వచ్చింది. నారాయణ ఎదుటనే ఆమెను హెడ్మాష్టరు గట్టిగా మందలించాడు ఆమె కిక్కురు మనకుండా అంతా తలవంచుకుని వింది. హెడ్మాష్టరుకు నమస్కరించి నారాయణ ఇంటికొచ్చాడు.

స్కూలు కాంపౌండు దగ్గరకు వచ్చేసరికి ఆమె "ఏవండోయ్! . ఆగండి" అంటూ గబగబా వచ్చింది. కమల పంతులమ్మ కేసి కళ్ళు పెద్దవి చేసి చూసింది. రెండు జడలు వేసుకుంది- తెల్లటి మెత్తని సాక్షాలకు ఎర్రటి నీళ్ళుపట్టు వేసుకుంది. నారాయణ ఆమెతో వసంతవిహారం చేస్తున్న యౌవనాన్ని చూసి మతిపోయినవాడిలా నిలబడ్డాడు.

"మీ అమ్మాయిని కొట్టటం పొరపాటేనండి. క్షమించండి. ఆ విషయం మీరు నన్ను జవసంగా లేదు.' అన్నాడు రోడ్డుకేసి చూస్తూ. నారాయణ కమలకెందుకో ఆమె 'మంచిటీచ' రనిపించింది.

అందుకు కారణం చాలా వుంది. మొన్న ఇన్స్పెక్షన్నాడు అందర్నీ వదిలేసేడీ. యి. ఓ. మీ అమ్మాయినే పట్టించాడు. ప్రశ్నల వర్షం కురిపించాడు. మీ అమ్మాయి శిలా ప్రతిమలా నిలబడిపోయి ఏవీ మాట్లాడకుండా మూగనోము పట్టింది. డీ యి. ఓ. నామీద పైరైపోయి పెద్దాపురం చేంతాడంత రిపోర్టు రాసుకున్నాడు. స్టాఫ్ మీటింగ్‌లోకూడా పట్టుకుని దులిపేశాడు. ఏం చేయమంటారు? మొన్న క్లాసులో ఎదకొండు నాలుగు లెంత అంటే నాన్ కోఆపరేషన్ అవలంబించింది. అందుకని కొట్టొద్దొర్చింది. అంతేకాని నాకు తెలియదూ కమల చిన్నపిల్లవి?'

నారాయణ ఆమెవేపున్న చమత్కారానికి నవ్వుకొని కమలకేసి ప్రశాంతంగా చూశాడు.

"అవునాన్నా-మరి-ఆ డీ. యి. ఓ. గారు ఏనుగులాగున్నారు. ఆయన్ని చూస్తేనే భయం వేసింది. ఆలోచించుకోటానికి కూడా టైం యివ్వకుండా గబగబా ఆడిగేశారు" అంది కళ్ళల్లో తనమాటలు యదార్థమని రుజువు చేయటానికి ప్రయత్నిస్తూ—

ఇద్దరూ నవ్వుకున్నారు.

"మీకు నేను జ్ఞానవకం వున్నానండి?" అంది హఠాత్తుగా ఆమె. అతనికి తలమీద పిడుగు పడ్డట్టయింది. ఆమె ముహంలో గుర్తుల కోసం వెదికాడు.

తటుక్కున స్మృతి పథంలో ఆమె మెరిసింది.

"ఓ.... మెడ్రాస్ మెయిల్ మేట్" అన్నాడతను ఛలోక్తిగా—

ఆమె పదహారణాల నవ్వు వెదజల్లింది.

"జ్ఞానవకం వుందన్నమాట-ఓ సారి మా వసిపాప గుండెల్లో నల్లరంగు లేదని నారాయణకు తెలుసు. ఆమె దగ్గరగా వున్నప్పుడు మాట్లాడటం ఎలాంటి ఫలితాలకి దారితీసిందో అతనికి తెలిసింది.

"అలాగా!.... అసలు సంగతి మర్చిపోయి ఇద్దరూ కులాసాగా మాటాడుకున్నారన్న మాట-అంతేలే!" అని కోరగా చూసింది సుందరి.

ఆ చూపులోని అంతరార్థాన్ని గ్రహించడం కున్న నారాయణ పత్రికలో మొహం దాచేసుకున్నాడు. నిజానికి ఆమెకు తనెలాంటి ద్రోహం తలపెట్టకపోయినా సుందరి ముళ్ళు కంపలకోసం వెతుకుతోంది ఆమె మనస్తత్వం మునుపటికంటె విచిత్రంగా మారిపోతోంది-నూటికి తొంభై పాళ్ళు మారిపోయిందికూడా-ఆమెలో వున్న అయస్కాంత శక్తి అంతరించి మనసు మీదికి పరావర్తన చెందుతోంది. నారాయణమీద తనకు ప్రభావం లేదనుకుంటోంది సుందరి.

కమల కింకా వుబలాటం తగ్గలేదు.

"అమ్మా....మరే ..మరే' అంటూ నాన్న వంక చూసింది. అతను కళ్ళతో మాట్లాడవద్దని సంజ్ఞచేశాడు. కానది ఆమె కందలేదు.

"ఏవిటే?....చెప్పు" అని శాసించింది సుందరి.

"సాయంత్రం తనింటికి నాన్న నురమ్మందే ఆవిడ. మరే-నాన్న వస్తానన్నాడే!" సుందరి మాట్లాడకుండా లోపలికి వెళ్ళిపోయింది. ఒంటరిగా వుంటే తన తప్పిదానికి నాన్న కొడతాడేమోనని కమల తల్లిని వెంబడించింది

"ఏనాటి లక్ష్మీ!" అనుకున్న నారాయణ పత్రికను బల్లమీదకు విసిరాడు.

* * *

రాత్రి పది గంటలు. గజగజ లాడించే చలికి చెట్టు చీకట్లో ముసుగుల్లు వేసుకుని నిశ్శబ్దంగా వున్నాయి. థర్డు క్లాస్-వెయిటింగ్ రూమ్‌లో ఒక్క నారాయణ తప్పించి మరెవరూ లేరు. 'నెం. 11-మెడ్రాస్ మెయిల్ 60 నిముషాలు లేట'ని స్టేషనుమాస్టరు రాయటం స్వయంగా చూశాడు కనుక తాపీగా కూర్చున్నాడు. ఆకని దా వూరు కాకపోయినా ఓ మిత్రుడి పెళ్ళికోసం వచ్చాడు.

అరవై నిముషాలు అరవై యుగాల్లాగ గడిచాక నిరాశను చీల్చుకు పోయే ఆస్తికు నిలా చీకటిని చీల్చుకుంటూ రైలు వచ్చింది. ఆవేళ అదృష్టంకొలదీ మూడోక్లాసు పెట్టె ఖాళీగా వుంది. ఐండి కదలబోతుంటే ఓ అమ్మాయి చిన్నపెట్టెతో తుపానులా అందులోకి వచ్చి వాలింది.

వచ్చీరావం అటూ యిటూ చూగింది. రైలు చీకటికి ఎదురీదింది. నారాయణ ఆ అమ్మాయి కేసి చూశాడు. 'పెద్దనిమి రేళ్ళుంటాయేమో-పొడుగాటి కళ్ళు- 'తెల్లని యూనిఫారంలో నల్లు డ్రెస్సు వేసుకుంటే ఈ అమ్మాయి బాగుంటుంది' అనుకున్నా డతను-అన్నీ అనవసరపు ఆలోచనలు-వర్తమానాన్ని దూరంగా నెట్టేయటానికి.

'కొంతసేపు పోయాక ఆమె చుట్టూ చూసింది. అంతా నిద్రలో వున్నారు.

"ఎందాకా వెడుతారండి మీరు" అనడిగింది. ఆ కంఠం శిథిల కట్టడంలోంచి వచ్చినట్టుంది. ఆతను ఆశ్చర్యపోతూ 'బెజవాడ-మీరు?' అనడిగాడు.

"నేను రాజమండ్రిలో దిగిపోతాను."

ఆమె ఏదో అడగాలనుకుంటున్న దనుకున్నాడు.

మరో అయిదు నిముషాలు గడిచాయి.

"చూడండి!. నేను కంగారుగా పరుగెత్తుకొచ్చాను. రైలుకింకా వేళ వుంటుందనుకోటం పొరపాటైంది. అంచేత టిక్కట్టుకొనలేదు.. పోనీ-టి. సి. వచ్చాక యిచ్చేద్దామనుకుంటే కంగారులో ఎర్సు యింటిదగ్గర మర్చిపోయాను ."

"అరెరె!...పాపం!....యిలాంటి గొడవలు మహా చెడ్డ చికాకుగా వుంటాయి సుమండి" అని సానుభూతి చూపించాడు. ఆమె తనను సాయంచేయమనటం అరటిపండు వొలిచినట్టు స్పష్టంగా కనిపిస్తోంది కాని ఎవరో ముక్కూ, మొహం తెలియని ఆడదానికి తను సాయంచేయడమేమిటి?.. ఇదంతా నాటకమనుకున్నాడు. రాత్రి నిద్రపోకూడదని నిశ్చయించుకున్నాడు. ఆమె ఏదో చెప్పాలని కొంతసేపు ప్రయత్నించింది.

'అది కాదండి . నేను ప్రస్తుతం చిక్కులో పడిపోయాను. పుగవాస్తైతే పరవాలేదు-ఆడదాన్నైపోయాను అందుచేత మీరు దయుంచి కొంచం సరితే మా వూరు చేరగానే మీకు ఎమ్ ఓ. చేస్తాను, లేపోతే కారణాలిస్తుంది.'

ఎందుకో ఆమెముఖంలో వేదనచూస్తూంటే కాదనలేకపోయాడు.

దానికేంలెండి అలాగే నిర్భయంగా ఆపదలో ఆదుకోటంలో తప్పేమీలేదు. ఇంతకీ మీ దేవూరు? ఆమెను చెప్పకు తప్పిందికాదు "ఈ వూరే: మీదిగా" 'మాది బెజవాడ-మా ఆవిజ్ఞి, పిల్లల్ని వుట్టింటిదగ్గర దిగబెట్టివస్తూ నన్నగానే పరేశన్నారు. అందుకు తగిన ఈ వూళ్ళో స్నేహితుడి పెళ్ళికి అగాను. మీరు ప్రస్తుతం రాజమండ్రి ఎందుకు పెడుతున్నట్టు?'

'ఇంకా మీ రేమడిగినా చెప్పాలి' అంటూ భయంగా నవ్వింది అతనూ నవ్వాడు.

'నా కథ చాలా వుందండీ. ఇలాంటి పరిస్థితుల్లో ఆదుకున్నారు కనుక మీకు చెప్తున్నా. మావాళ్ళు చాలాబీదవారు. నన్నో ముసలి ముండా కొడుక్కిచ్చి పెళ్ళిచేద్దామని నిశ్చయించారు. అందులో వాళ్ళ తప్పేమీ లేదు వాళ్ళు మాత్రం కొండమీదికోతి నెలాతేగలరు? నా వెనక పెళ్ళికావల్సినవాళ్ళు ఇద్దరున్నారు. మా అందరికీ ఇంద్రప్రస్తా లెలా దొరుకుతాయి? ఆ పెళ్ళి నాకిష్టంలేదు అందుకని మా వాళ్ళకు తెలియకుండా వెళ్ళిపోతున్నాను.

ఆమె కళ్ళలో దూరంగా నీటిచారలు కనిపించాయి. నారాయణకూడా బాధపడ్డాడు.

'మరిప్పుడురాజమండ్రి వెళ్ళటమెందుకు?'

'అక్కడ మా తాతయ్య వున్నాడు. అతనితో చెప్పుకుని ఏడుస్తాను. అత నేపెళ్ళి ఆపు చేయిస్తాడు. ఈ మాత్రం సాహసం చేయకపోతే నా బతుకు బూడిదపాలవుతుంది.'

కొంతసేపటికామె అంతబాధా మర్చిపోయి నిద్రలో వుండిపోయింది. నారాయణ అవతల బెంచీమీదకు వెళ్ళి కూర్చున్నాడు. నిద్రపోతున్నంతసేపూ ఆమె సౌందర్యాన్ని చూస్తూనే వున్నాడు. ఆమె నిద్రలో వుండగానే టి. సి. వచ్చాడు. అసలు సంగతిచెప్పి పైకం ఇచ్చాడు. రాజమండ్రి వస్తోందనగానే ఆమె ఎడ్రసు తెలుసుకున్నాడు. తన ఎడ్రసు ఆమె రాసుకుని దన్యవాదా లర్పించింది ఆమె ఐండి దిగి 'థాంక్స్' అని వెళ్ళిపోతుంటే అతను 'మీ పేరు?' అనడిగాడు.

'లక్ష్మి!' అంది, తను వివాహితుడని కల్పించుకుని బొంకినందుకు తను బాధపడ్డాడు.

తరువాత వారంరోజులకు లక్ష్మి అతనికి మణియార్డర్ పంపింది. తాతయ్య తనను కాపాడ్డానికి హామీ యిచ్చాడని కూడా రాసింది

లక్ష్మి తనకు దగ్గరైతే బాగుండునని నారాయణ ఒకటి రెండుసార్లు అనుకోకపోలేదు. కానవస్సీ ఎండమావులని అతనికి తెలుసు. ఏవైతేనే అతని గీత బంగారుగీత కనక మీగడలాంటి సుందరి దొరికింది. సుందరి సౌందర్య లక్ష్మి అతని జీవితంలో ఆనందభైరవి పాడింది.

కాని... పెళ్ళయి ఏడాదైనా కాకుండా సుందరికి మశూచి సోకింది కళ్ళుకూడా పోవలసిందే-ఆమె సౌందర్యం—మాధుర్యం-అన్నీ పొగమంచులా మాయమయ్యాయి. అందుకు నారాయణ కుమిలిపోతుంటే "ఆ తల్లి పిల్లని నన్నా బదకనిచ్చింది ఆడేచాలు. అందరం వున్నవాళ్ళ అందాన్ని చెదరగొడుతుంది. లేని వాళ్ళకు అందాన్నిస్తుంది" అని తల్లి పూరడించింది. అప్పటినుండి సుందరి మనస్తత్వం దెబ్బతింది, ఆమెను మరే రోగమైనా పట్టుకుందేమోనని అతను అనుమానపడ్డాడు కూడా. నారాయణ తన నెట్టుదైనా మోసగిస్తారని ఆమె అనుకుంది. కానందుకు వున్నా మాటలుతేలేదు.

"నాన్నా!....ఎక్కడుంది. అంది కమల.

"ఎక్కడికీ లేదు" అన్నా డతను విసుగ్గా.

"భో!.. నాన్నా!....అబద్ధమాడుతున్నావు—టీచరు రమ్మంది కదూ? అక్కడికే వెడుతున్నావు. నాకు తెలియదా యేవిటి? నన్ను మోసగించాలని చూస్తున్నావు. అమ్మ! నేనూ వస్తా....నాన్నా! ఆ టీచరు ఎంత మంచిదను కున్నావ్? ఇవేళ పొద్దున్న నన్ను ఎత్తుకుని ముద్దు పెట్టుకుంది. రెండు చేతుల్నీ దోసిలిపట్టమని ఇన్ని చాకలెట్లు పోసింది. బాగా చదువుకుంటే రోజు కో రకం తాయిలం పెడతానంది.... నేనూ వస్తాను."

నాన్న మనసు తరిగేట్టు లేదని కమల ఏడుపు మొహం పెట్టింది. నారాయణ నవ్వున ఓటేల్తో కమల నోరు మూద్దా మనుకున్నాడు. అవతల గదిలో నిలబడి సుందరి అంతా వింటోంది.

"నువ్వెందుకే గాడిదా? సాయంకాలం పుడక లాగ. పోయి ఆడుకో. ప్రతిదానికీ ఏ అడ్డే విటి?" అని కసిరింది.

"ఇదుగో—సుందరీ! నీకెందుకే అనవసరపు అనుమానం-నేను నిజంగా వోన్నేహితుడింటికి వెడుతున్నా."

'స్నేహితు డింటికో, స్నేహితురా లింటికో నే నేమన్నా వద్దన్నానా?'

నారాయణ గబగబా మెయిన్ రోడ్డుమీదకు వచ్చి సిటీబస్ ఎక్కాడు. ఎదినిమిషాల్లో జస్టిస్ వీధి చేరుకున్నాడు అతను ఆకుపచ్చ దాబా కోసం చూస్తుండగానే ఆ దాబామీద నిలబడ్డి లక్ష్మి అతన్ని రమ్మని చేతుల్తో సైగచేసింది.

అతను సోఫాలో కూర్చున్నాడు. లక్ష్మి ఇల్లంతా ఎంతో ఆకర్షణీయంగావుంది. గోడల నిండా రవివర్మ చిత్రాలు. ఇద్దరు ముగ్గురు హిందీతారల ఫొటోలు. గుమ్మానికి కర్టెన్. గుమ్మాని కెదురుగావున్న గోడమీద ఓ ఫొటో లాడి ఫోటో. బిస్కట్లూ కాఫీ తీసుకొచ్చి అతనిముందు వుంచింది.

'మీరు వస్తారని నే ననుకోలేదు' అంది ఎవ్వుతూ. ఆ నవ్వును సహించలేని నారాయణ 'నందుకురానూ? ...' అన్నాడు. కాఫీ తాగటం పూర్తయింది. సంభాషణ ఎలా ప్రారంభించాలో అతని కర్థం కాలేదు.

'మన పరిచయం చాలా విచిత్రంగా జరిగిందండి .' అంది లక్ష్మి.

"అవును ..ఇంతకీ మీరు రాజమండ్రి వెళ్ళాక ఏం జరిగింది?" అన్నాడు ఆసక్తిగా.

"అదా! మొదట్లో మా తాతయ్య అంతా విని తనబోటి తాతోండు నాకు భర్త కావటం ఇష్టంలేక పెళ్ళి ఆపుదేసి తీరతానన్నాడు. మరో నాలుగు రోజులకు మా నాన్న పరుగెత్తుకొచ్చాడు ఆస్తి మాట్లాడుకున్నారు మొదట్లో పెళ్ళి ఆపుచేయాలని తాతయ్య పటుపట్టినా చివరకు పరిస్థితులుచూసి, వొప్పుకున్నాడు నేనూ గుండె రాయి చేసుకున్నాను."

ఈ మాట తామె బాధలేకుండా అనటం నారాయణకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

"కాని ఆయన చాలా మంచివారు ఆయన హృదయం నవనీతం లాంటిది. ఎప్పుడూ నన్ను తన అధికారంలో వుంచాలని ప్రయత్నించలేదు. నేను కాలేజింగ్ నడుపుతా నన్నగానే సరేనన్నారు. అందుకు తగిన ప్రోత్సాహం యిచ్చారు. ఆయన పొరకటం నా అదృష్టం అంది.

కొంతసేపు ఇద్దరూ నిశ్శబ్దంగా వున్నారు.

"మీకు జీవితంలో సుఖం కనిపించిందా?" అని హఠాత్తుగా ప్రశ్నించాడు. తరువాతది తెలివి తక్కువ ప్రశ్నమనుకున్నాడు. వేదాంతాన్ని వడబోసి తాగిన వా ళ్ళెందరో దానికి సమాధానం చెప్పలేకపోయారు. ఇంక జీవితంలో ఏ తుపానునూ ఎదుర్కొని లక్ష్మి ఎలా సమాధానం చెబుతుంది? ఏదో ఒక అశాంతి చంద్రుడిలో మచ్చలా వుండనివి రెపరుగు వీదవాడికి దరిద్రదేవత పరిష్వంగనం తప్పదు. ధనవంతుడికి మానసిక కల్లోలాలు తప్పవు.

"ఆ ప్రశ్న అడగటానికి నీలో ఏదో లోటుంటుంది. దరిద్రంలో వున్నవాడి సంసారం సుఖంగా వుంటుందా? మనకొచ్చేవలసిందంతా మిధ్యనుకోండి. అందచందాలెందుకు?"

నారాయణ మూగవాడిలా వుండిపోయాడు. అతనికి సుందరి తలపుకొచ్చింది. లక్ష్మి చూచిన కోణంలోంచి జీవితాన్ని చూడగలిగితే తన బతుకు-మూడు పువ్వులు ఆరుకాయలుగా వుంటుంది. లక్ష్మి ఎర్రటి పెదిమలమీద వుండే చిరునవ్వు శాశ్వతంగా ఆగిపోయింది. ఆమె మాటల్లో ఎన్ని పాళ్ళు నిజం వుందో కూడా శంకించలేని స్థితిలో వుండిపోయాడు.

"ఆయన వచ్చేశారు" అంటూ లక్ష్మి లేచి నిలబడింది. అతన్ని చూడగానే నారాయణకు పెద్దెత్తిన పైంది. మొహం మీదికి ముడతలు తెరదిగిపోయింది. కళ్ళు పాతాళాన్ని పేతుకుతున్నాయ్. తిని పారేసిన చెరుకుపిప్పిలా వున్నాడు. జపాన్ రబ్బరు బొమ్మలాంటి లక్ష్మికి ఇతనా భర్త!....ఎందుకో గట్టిగా 'ఘోరం' అని అరవాలనిపించింది.

అతనికి నారాయణ నమస్కరించాడు. అతను ప్రతినమస్కారంచేసి ఇత నెవరన్నట్టుగా లక్ష్మికేసి చూశాడు.

'మా దూరపుచుట్టం—' అంది. అతను 'అలాగా!'అని పూరుకున్నాడు. కాని వివరాల్లోకి దిగలేదు. ఇది కూడా ఆశ్చర్యంగానే కనిపించింది అతనికి. తరువాత ఇద్దరూ ఏవేవో పాలిటిక్స్ మాట్లాడుకున్నారు అందులో ముసలాయనకు మంచి ప్రజ్ఞవున్నట్టు గ్రహించాడు. గోడ గడియారం ఏడు కొట్టింది.

అప్పుడుకాని నారాయణకు తను వచ్చి రెండుగంటలైందన్న సంగతి గుర్తుకు రాలేదు. సుందరి ఇంటిదగ్గర ఎంతగా కుమిలిపోతోందో! ఎప్పుడూ తను ఎదురుగా వుండాలనుకుంటుంది గా మో ఆ! లక్ష్మి ఏదో పుస్తకం చదువుతూంది. ఆమెను చూడగానే ఏవో అసందర్భపుఆలోచనలు ప్రవహించాయి. మెరవు మెరసి ఆకాశం భయంకరంగా పురిమింది.

'మరి నే వస్తానండి' అన్నాడు.

చిటపటమని చినుకులు పడుతున్నాయి తారు పూసుకున్న ఆకాశం భయంకరంగా ఏర్కుచు సారించింది.

పోవమ్మనండి . వరం బాగా కురుస్తోంది. తడిసిపోతారు' అంది లక్ష్మి.

"ఆవునండి" అన్నాడు ముసలాయన. నారాయణ వుండిపోయాడు.

రాత్రి ఎదైనా వర్షం తగ్గలేదు ఉండేకొలదీ ఉధృతమయ్యేలా కనపడింది. ముసలాయన వెచ్చని కంబళీ కప్పుకుని సుఖంగా నిద్రపోతున్నాడు. నారాయణ లక్ష్మితో మాట్లాడుతూ కూర్చున్నాడు. తన పెళ్ళి సంగతి—సుందరి మనస్తత్వం అన్నీ వర్ణించాడు.

క్రమంగా అతని మాటల్లో కొత్త భావాలు దొర్లటం గ్రహించిన లక్ష్మి కొంచెం జాగ్రత్త పడాలనుకుంది. మల్లెపూల వాసన అతనికి మత్తెక్కించింది. అతను సాహసించలేకపోతున్నాడు. అవతల ముసలాయన గుర్రు పెడుతున్నాడు. ఇవతల తన మనసు చెడ్డ దారులు వెతుకుతోంది.

"మీరు సుందరిని ఏడిపించటం బాలా అన్యాయం. మనం ఒకరినొకరు సరిగ్గా అర్థం చేసుకోలేక బాధపడుతున్నాం. చేజేతులారా ఆమె చేసుకున్న దేదీ లేదు. ఇందులో ఇప్పటికీ ఏమీ మించిపోలేదు. ఉన్నదాంట్లో మీరు సుఖాన్ని సృష్టించుకోవాలి. నేను సృష్టించుకోవడం లేదు! .. వెళ్ళండి-వర్షం తగ్గింది" అని తరుముతూ మాట్లాడింది.

నారాయణ తలవంచుకుని హత్యచేసినవాడిలా బాధపడుతూ చకచకా నడిచిపోయాడు చిన్న చిన్న తుంపరలు పడుతూనేవున్నాయి. తనలో పరివర్తనతెచ్చిన లక్ష్మిని నిజంగా అభినందించాడు. ఇంటికి వెళ్ళేసరికి సుందరి దిగులుగా కూర్చునివుంది. ఆమె కళ్ళల్లో నీటిబొట్లు గుడ్డి పెలుతురులో కనిపించాయి. కమల నిద్రపోతోంది.

'ఇంత ఆలస్యంచేస్తే ఎలాగండీ?' అంది.

'నువ్వింకా అన్నం తినలేదూ?'

'మీరు రాకుండానే?' అంది నిర్జీవంగా. నారాయణ ఆమెను గట్టిగా కావలించుకుని,

'సుందరీ! నన్ను క్షమించవూ? నిన్ననవసరంగా కష్టపెట్టాను' అన్నాడు.

ఆమె కళ్ళనుండి రెండు నీటిచుక్కలు రాలాయి.

పాత ఖైదీ అరెస్టు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 18—ప్రకాశరెడ్డి అనే ఒక పాత ఖైదీని ఇక్కడి పోలీసులు అరెస్టు చేశారు ప్రకాశరెడ్డి హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘంనుంచి జింప్ మీటు పర్మిట్ తెప్పిస్తానని చెప్పి సికింద్రాబాద్ వాసి శ్రీ బాల్‌రాజ్ అనే ఆయనవద్ద 500 రూపాయలు పుచ్చుకొని మాయమయ్యాడట. ఇంతలో పోలీసులు పట్టుకున్నారు.

పారిశ్రామిక వివాదం

కర్నూలు, ఫిబ్రవరి 18—ఏలూరులోని శ్రీ కన్యకాపరమేశ్వరి పేరుమోసిన నూనెమిల్లు మేనేజిమెంటుకు, కార్మికులకు మధ్యకల పారిశ్రామిక వివాదాన్ని విచారించాలని విశాఖపట్నంలోని ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌ను ఆంధ్ర ప్రభుత్వం కోరింది కొంతమంది కార్మికులను పనిలోనుంచి తొలగించిన సందర్భంలో ఆ వివాదం యిర్పడ్డట్టు పేర్కొనబడింది.

దక్షిణ భారతంలో చక్కెరవుత్పత్తి అభివృద్ధికి కృషి

చర్చలకై మార్చి 2 వ వారంలో చిత్తూరులో సమావేశం

కోలార్, ఫిబ్రవరి 17—దక్షిణ భారతంలో కొత్త ఫ్యాక్టరీలను స్థాపించడం ద్వారా పంచదార వుత్పత్తిని అభివృద్ధి పరచే నిమిత్తం తీసుకొనవలసిన చర్యలను గురించి చర్చించడానికి, వ్యవసాయానికి సంబంధించిన ఇతర సమస్యలను గురించి పరిశీలించడానికి వచ్చే మార్చినెల రెండవ వారంలో చిత్తూరులో ఒక సమావేశం ఏర్పాటు చేయబడుతుందని తెలియవచ్చింది.

ఈ సమావేశానికి యూనియన్ ఆహార శాఖామంత్రి శ్రీ ఎ. పి జెయిన్, యూనియన్ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి, యూనియన్ ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్పగార్లు, పెక్కుమంది రైతు ప్రతినిధులు హాజరవుతారని భావింపబడుతున్నది.

చిత్తూరు జిల్లాబోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ చెంగల్‌రాయ నాయుడుగారు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

స్టూడెంట్స్ కో-ఆపరేటివ్ స్టోర్స్ రిజిస్ట్రేషన్ రద్దు

కర్నూలు, ఫిబ్రవరి 18—బాపట్ల తాలూకాలోని పెదనందిపాడులో వున్న గుంటూరుజిల్లా బోర్డు హైస్కూల్ స్టూడెంట్స్ కో-ఆపరేటివ్ స్టోర్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేయబడింది.

బాపట్ల కో-ఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్ లిక్విడేటర్‌గా నియమింపబడ్డారు.

ఉద్యోగులు

కర్నూలు, ఫిబ్రవరి 18—ఆంధ్ర మెడికల్ కాలేజీలో కెమిస్ట్రీ అసిస్టెంటు లెక్చరర్ శ్రీ యు అన్నారావు అదే కాలేజీలో లెక్చరర్‌గా నియమింపబడ్డారు.

ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎనేస్థేసియా అసిస్టెంటు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఎస్. హుస్సేన్ కర్నూలుజిల్లా మెడికల్ ఆఫీసర్‌గా నియమింపబడ్డారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ కె. రాజమన్నార్ బదిలీ చేయబడ్డారు.

నెల్లూరు జిల్లా ఆలూరులోని అసిస్టెంటు సర్జన్ డాక్టర్ కె. జి. వి. బి. నారాయణ చిత్తూరు జిల్లా కాళహస్తిలో అసిస్టెంటు సర్జన్‌గా బదిలీ చేయబడ్డారు.

అనకాపల్లిలోని జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరుకు పరనల్ అసిస్టెంటు శ్రీ టి. రామానుజులు నాయుడు వుయ్యూరులో షుగర్ కేన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమింపబడ్డారు ఈస్థానంలో వున్న శ్రీ డి. శ్రీనివాసరావు నంద్యాలలోని బేసిక్ అగ్రికల్చరల్ స్కూల్ సూపరింటెండెంటుగా బదిలీ చేయబడ్డారు.

అనంతపురం డివిజన్‌లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి. వెంకటనారాయణ డిప్యూటీ చీఫ్ ఇంజనీరుగా పనిచేస్తారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఏ. హనుమంతరావుకు నెలవు మంజూరుచేయబడింది.

సెంట్రల్ రోడ్డు ట్రాఫిక్ బోర్డుకు రిజిస్ట్రేషన్ అడ్వైజర్ శ్రీ డి. పూర్ణయ్య విజయవాడలోని ఏ. రజ్జు. డి. వర్క్‌షాప్ జనరల్ సూపరింటెండెంటుగా కాంట్రాక్టు పద్ధతిపై నియమింపబడ్డారు.

విజయవాడలోని హైవేస్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ యం. రామయ్య కడప జిల్లాలో చెన్నూరువద్ద పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణం సందర్భంలో తాత్కాలికంగా హైవేస్ డివిజన్ ఇంజనీరుగా పనిచేస్తారు

హైవేస్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఆర్. ఎస్. మద్రి శెట్టికి ఏప్రిల్ 8 వ తేదీ వరకు నెలవు మంజూరు చేయబడింది.

ఫెబ్రవరి అసిస్టెంటు ఇంజనీరు శ్రీ జి. వి. ఎస్. కొప్పా తిరిగి నియమింపబడ్డారు. భైరవానితిప్ప ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో మూడవ సబ్-డివిజన్ ఏర్పాటు చేయబడుతున్నది.

అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వి. వి. ఎల్. నరసింహమూర్తి ఎమ్మిగనూరు డివిజన్‌లోని కోడుమూరు సబ్-డివిజన్‌లో తిరిగి నియమింపబడ్డారు ఈ స్థానంలో వున్న శ్రీ ఎస్. కె. ఎస్. హుస్సేన్ గొనగొండ్లలోని ఎమ్మిగనూరు సబ్-డివిజన్‌కు బదిలీ చేయబడ్డారు.

విజయవాడలోని ఇన్‌కంటాక్స్ అప్పిలేట్ అసిస్టెంటు కమిషనర్ శ్రీ ఆర్. కోదండరామ అయ్యర్ రాజమండ్రి రేంజిలో ఇన్‌కంటాక్స్ అ